విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 5, జులై 2024 — 8 పేజీలు

జిల్లాలో విద్యాసంస్థల ..

బంద్ విజయవంతం

విశాలాంధ్ర-కడప రూరల్ : గురువారం దేశ వ్యాప్తంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ కడప జిల్లాలో స్వచ్ఛందంగా జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి గుజ్జుల వలరాజు, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజేంద్ర జీఆర్ఎస్వైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డిఎం ఓబులేసు ఎన్ఎస్యుఐ మామిళ్ళ బాబు, పీఆర్ఎస్వైఎఫ్ జిల్లా కన్వీనర్ ఓ నాగేంద్రబాబు, ఆర్ఎస్యు జిల్లా కార్యదర్శి చెన్నకేశవ, ఎన్ఎస్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రసన్నకుమార్, ఏఐబిబిఎస్ జగన్ నాయక్, ఆర్వైఎఫ్ జిల్లా కన్వీనర్ భాస్కర్, వారు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి భారత దేశ సహజ సంపదను కార్పొరేట్ పరం చేసి చివరికి విద్యార్థుల ప్రతిభను అమ్ముకునే దిగజారుడు స్థాయికి చేరిందని అన్నారు. అందులో భాగంగానే నీట్ ఎగ్జాం నిర్వహించిన ఎన్‌టీఏ సంస్థ ప్రశ్నాపత్రాన్ని లీక్ చేసి 67 మంది విద్యార్థులకు ఆల్ ఇండియా ర్యాంక్ వచ్చే విధంగా 1506 మందికి విద్యార్థులకు పరీక్ష సమయపాలన తక్కువ ఉండడం కారణంగా ఎన్‌టిఏ సంస్థ గ్రేస్ మార్కులు కలిపి చెప్పడం విడ్డూరంగా ఉందని అదేవిధంగా నెట్ ఎగ్జాం రద్దు సిగ్గుచేటు అన్నారు. వెంటనే ఎన్టిఏ సంస్థ లైసెన్స్‌ను రద్దు చేయాలని ఉన్నత విద్యా ప్రమాణాలు కాపాడాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్

కడపను అన్ని విధాల అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే మాధవి రెడ్డి

-3లో

పింఛన్ల పంపిణీలో అర్హులకు న్యాయం చేస్తాం

జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర-రామాపురం: పింఛన్లు అర్హులైన వారికి న్యాయం చేయాలని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ పర్మన్ అహ్మద్ ఖాన్ అన్నారు. మండలం లోని హసనాపురం గ్రామంలో గురువారం సాయంత్రం హసనాపురం. వడ్డేపల్లి. కుమ్మరపల్లి. చీకటివాండ్లపల్లి. గ్రామాల్లో పింఛన్లు తీసుకుంటున్న లబ్ధిదారులపై ఆయన విచారణ చేపట్టారు. ఆ గ్రామానికి చెందిన అందరూ నాయకులు ఇటీవల రామాపురం ఎంపీడీవో -5లో

స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి

విశాలాంధ్ర-రాయచోటి : స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామ రాజు అని జిల్లా ఎస్పీ బి. క్రిష్ణారావు ఐపిఎస్ అన్నారు. అల్లూరి సీతారామరాజు 127వ జయంతిని పురస్కరించుకొని అన్నమయ్య జిల్లా పోలీసు కార్యాలయంలో గారు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి -5లో

కొత్త చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి: సీఐ

విశాలాంధ్ర-పులివెందుల: ప్రతి ఒక్కరూ కొత్త చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సీఐ బాల మద్దిలేటి పేర్కొన్నారు. పులివెందుల పట్టణం లోని ఎంపీడీఓ సభా భవనంలో భారత న్యాయ సంహిత వంద రోజుల యాక్షన్ ప్లాన్ పై గురువారం ఐసీడీయస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ సిబ్బంది, మహిళా పోలీసులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా లీగల్ ప్రొబెషన్ ఆఫీసర్ సునీత రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ బాల మద్దిలేటి మాట్లాడుతూ భారత దేశంలో మహిళలకు అండగా ఉన్న ఇండియన్ పీనల్ కోడ్ పేరును ప్రస్తుతం భారత న్యాయ సంహిత అనే పేరుగా మారుస్తూ 358 సెక్షన్ లను 20 అధ్యాయా లుగా చేసి,20 నేరాలను అదనంగా చేర్చారన్నారు. తద్వారా కేసులు సత్వర పరిష్కారం అయ్యే అవకాశం ఉండటంతో పాటు, బ్రిటిష్ కాలం నుండి అమలులో ఉన్న శిక్ష లలో మార్పులు తెచ్చి భారత ప్రభుత్వం నేటి కాలానికి అనుగుణంగా మార్పులు చేర్పులు చేయడం జరిగిందన్నారు. కావున కొత్త చట్టాల పట్ల ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఐసీడీయస్ సీడీపీఓ శ్రీలత మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టాల పైన ప్రతి ఒక్కరికి అవగాహనా కలిగి ఉండాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమ%శీ%లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, అంగన్వాడీ సూపెర్వైజర్ లు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన భాగవత సప్తాహం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గం సింహాద్రి పురం మండలం కసనూరు గ్రామములో వారం రోజులపాటు ఏర్పాటుచేసిన భాగవత సప్తాహం గురువారం ముగిసింది. పులి వెందుల భక్త భాగవత సమాజం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా భాగవత సమాజం కోఆర్డినేటర్ యాగం టి బాలకృష్ణారెడ్డి మాట్లాడు తూ ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భావాలు అలవర్చుకోవాలన్న ఉద్దేశం తో భాగవత పట్టణం తదితర భక్తి కార్యక్రమాలను నిర్వహిస్తున్నా రన్నారు. ఈ నేపథ్యంలో కసునూరు గ్రామంలో వారం పాటు నిర్వ హించిన ఈ కార్యక్రమానికి రామ పెద్దలు పూర్తి సహాయ సహకా రాలు అందించారని, వారి అమూల్య మైన సేవలను తాము ఎప్పటికీ మరువలేమన్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు అయన తెలిపారు.

అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి

విశాలాంధ్ర - బద్వేలు : స్వాతంత్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొ ని ఆంగ్లేయ గుండెల్లో దడదల లాటిం చిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని బద్వేల్ పెన్షన్ కార్యాలయంలో అధ్యక్షులు డాక్టర్ మీనాక్షి రెడ్డి అన్నారు. గురువారం నాడు అల్లూరు సీతారామరాజు గారి 127 జయంతి కార్యక్రమం లో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో పోరాట ప్రతిమ పొందిన మహనీయులలో అల్లూరి సీతారామరాజును ఒకడని ఆయన ఆంగ్లేయుల గుండెల్లో రైల్లు పెరిగే తీసిన మహనీయుడని అటువంటి కార్యక్రమాలను జరుపుకోవడం మన కర్తవ్యం అన్నారు అల్లూరి సీతారామరాజు గారు మన్నెం వీరుడని ఆయన చేసిన పోరాటమే స్వాతంత్రానికి పునాది అయిందని అన్నారు ఈ కార్యకమంలో పెన్షన్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు గడి పుల్లంరాజు అసోసియేట్ అధ్యక్షులు గంజిగుంట పుల్లయ్య కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య కోశాధికారి గంగన్న ఆర్గనైజింగ్ కార్యదర్శి ముండ్లపాటి పిచ్చయ్య ఉపాధ్యక్షులు ప్రసాద్ సుబ్బరాయుడు నరసరాజు చిన్న రాయుడు శ్రీనివాస్ రెడ్డి రామకోటి రాజు చిన్న రాయుడు పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

వాలంటరీ వ్యవస్థను కొనసాగించాలి :ఏఐటీయూసీ

విశాలాంధ్ర - జమ్మలమడుగు : ప్రజలకు అందుబాటులో ఉండి వారి సంక్షేమం గురించి పనిచేస్తున్న వాలంటరీ వ్యవస్థను కొనసాగిం చాలని. రాజీనామా చేసిన వారిని సైతం తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని ఏఐటీయూసీ పట్టణ ఉపాధ్యక్షులు మిడతూర్ ప్రసాద్ అన్నారు. గురువారం విలేకరు లతో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రంలో నిరుద్యోగం విలయతాండవం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. వలంటీరు వ్యవస్థను రద్దు చేస్తే పరిస్థితి మరింత దయనీయంగా మారుతుందని పేర్కొన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభు త్వం వలంటీర్లను విధుల్లోకి తీసుకుని వారికి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ అమలు నుంచి ఇప్పటి వరకు వారికి ఎటు వంటి విధులు అప్పగించ లేదని తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించ డంలో వలంటీర్ల కృషి కీలక మైం దని, కరోనా సమ యంలోనూ సేవా కార్య క్రమాలు నిర్వహిం చారని తెలిపారు. గత ప్రభుత్వం లోని నాయకుల ఒత్తిడితో లక్షకు పైగా వలంటీర్లు రాజీనామా చేశారని చెప్పారు. వలం టీర్లకు రూ.10 వేలు ఇస్తామని చెప్పిన హామీని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు నిలబెట్టుకోవా లని కోరారు. వాలం టరీ అత్యధిక మంది యువతే ఉన్నారని, వారికి అన్యాయం చేయొద్దని అన్నారు. వాలంటీర్లను విధు ల్లోకి తీసుకుని ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

దాల్మియాలో అదనపు ఉత్పత్తి ప్రారంభం

మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ పునీత్ దాల్మియా

విశాలాంధ్ర -మైలవరం : ప్రముఖ భారతీయ సిమెంట్ కంపెనీ దాల్మియా భారత్ లిమిటెడ్ మండలం లోని చిన్నకొమెర్ల గ్రామం వద్ద వున్నా సిమెంట్ తయారీ యూనిట్లో అదనం గా 1.0 ఎంటిపిఏ వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభిస్తు న్నట్లు దాల్మి యా భారత్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్ట ర్, సీఈఓ పునీత్ దాల్మియా గురువారం సాయంత్రం విలేఖరు లకు తెలిపారు. ఈ సందర్భంగా పునీత్ దాల్మియా మాట్లాడుతు కడప యూనిట్లోని ఇంటిగ్రేటెడ్ సిమెంట్ తయారీ యూనిట్ ఇప్పటికే 2.6 ఎంటిపిఏ సామర్థ్యాన్ని కలిగి ఉందని ఈ విస్తరణ ద్వారా సంస్థ దాని అన్ని ప్లాంట్ లతో కలిసి 46.6ఎమ్ టిపిఏ కి చేరుకువడం జరిగిందని అన్నారు. 207 కోట్లు రూ. పెట్టుబడితో కూడిన ఈ వ్యూహాత్మక విస్తరణ దక్షిణ ప్రాంతంలో పెరుగుతున్న సిమెంట్ డిమాండ్ను తీర్చడం మరియు దక్షిణాదిలో దాల్మియా భారత్ మార్కెట్ ఉనికిని పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నా మన్నారు. సంస్థ యొక్క దీర్ఘకాలిక వృద్ధి వ్యూహం లో భాగంగా 2031 నాటికి దాని మొత్తం స్థాపిత సామర్థ్యాన్ని 110-130 ఎమ్ టిపి కి పెంచేందుకు ఈ చొరవ తీసుకున్నామని పేర్కొన్నారు. తమిళనాడులో విస్తరణతో పాటు కడపలో అదనపు సామర్థ్య విస్తరణ దక్షిణ ప్రాంతంలో పెరుగుతున్న మౌలిక సదుపాయాల అవ సరాలకు మద్దతు ఇవ్వడా నికి మా నిబద్ధతను బల పరుస్తుందని మొత్తం ఇన్ఫ్రాస్ట్రక్చర్ క్యాపిటల్ అవ్వటలే మరియు దాని విస్తరణపై ఆశించిన దృష్టితో, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో మేము నాణ్యమైన ఉత్పత్తులను అందించ డంలో ప్రధాన పాత్ర సాగించామని తెలిపారు. దాల్మియా భారత్ భారతదేశంలోని దక్షిణ ప్రాంతంలో బలమైన మరియు శాశ్వతమైన ఉనికిని ఏర్పరచు కుందని, సిమెంట్ పరిశ్రమలో అగ్రగామిగా దాని ఖ్యాతిని సుస్థిరం చేసుకోవడం హర్షనీయం అన్నారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు మరియు కర్నాటకలో వ్యూహాత్మకంగా ఉన్న తయారీ యూనిట్లతో, ఈ ప్రాంతం యొక్క పెరుగుతున్న మౌలిక సదుపాయాల డిమాండ్లను తీర్చడానికి ఇది మంచి స్థానంలో ఉండటం, భౌగోళిక ప్రయోజనం కంపెనీకి రోడ్లు, రైల్వేలు, విమానాశ్రయాలు మరియు ఓడరేవులలో కొత్త ప్రాజెక్టులకు సమర్థవంతంగా మద్దతునిస్తుందని, ప్రాంతం యొక్క ఆర్థిక వృద్ధి మరియు అభివృద్ధికి గణనీయంగా దోహదపడుతుందని తెలిపారు.

యువతకు ఆదర్శనీయం అల్లూరి సీతారామరాజు

జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : స్వాతంత్ర్య సమర యోధులు, మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు ఈ తరం యువతకు ఆదర్శనీయం అని.. జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ పేర్కొ న్నారు. గురువారం కలెక్టర్ స్పందన హాలులో స్టెప్ మరియు పర్యాటక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ అల్లూరి సీతారామరాజు 127వ జయంతి ఉత్సవాల కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ తో పాటు.. స్టెప్ సీఈవో సాయి గ్రేస్, డిటిసి మీరా ప్రసాద్, డిఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, జిల్లా సాంస్కృతిక పర్యాటక శాఖాధికారి, మల్లికార్జునలు ముఖ్య అతిధులతో హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ మాట్లాడు తూ... నేటి సమాజానికి.. అల్లూరి సీతారామరాజు ధైర్య సాహసాలు ఆదర్శణీయం అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహనీ యుల త్యాగాలను మరువరాదని, ఆయన ధైర్య సాహ సాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు ఒక మహో జ్వల శక్తి అని.. ఆయన జరిపిన సాయుధ పోరా టం స్వాతంత్ర్య ఉద్యమం లో ఒక ప్రత్యేక అధ్యాయ మన్నారు. సాయుధ పోరాటం ద్వారానే స్వతం త్రం వస్తుందని నమ్మి, అందుకోసం తన ప్రాణాలు ర్పించిన యోధుడన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని చాటుకున్న విప్లవ వీరుడన్నారు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే చాలా వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహ శక్తిని ఢీకొట్టి వీర మరణం పొందిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అన్నారు. ప్రతి ఏడాది జులై 4వ తేదీని అల్లూరి సీతా రామరాజు జయంతిగా రాష్ట్ర ప్రభుత్వం అధికారి కంగా ప్రకటించిందం అభినంద నీయం అన్నారు. అంతకుముందు సమావేశానికి ఆహ్వనైన ముఖ్య అతిధులు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతిప్రజ్వల గావించి కార్యక్రమాన్ని ప్రారంభించా రు. ఈ కార్యక్రమంలో సీపీవో వెంకట్రా వు, సాంఘీక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోశయ్య సేవలు చిరస్మరణీయం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్య సేవలు చిరస్మరణీయమని మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి కీర్తించారు. వేంపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో గురు వారం రోశయ్య 91వ జయంతిని ఆయన కాంగ్రెస్ నాయకుల మధ్య ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తమిళనాడు గవర్నరుగా రోశయ్య అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. అలాగే గొప్ప ఆర్థిక ఏత్తని, 16సార్లు ఆర్థిక బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఆయన్ను రాజకీయ భీష్మా చార్యులని, స్థితప్రజ్ఞుడని, రాజకీయ చాణక్కు డు, చంద్రగుప్తుడని ప్రజలు గుర్తించా రన్నారు. రోశయ్య జీవి ఆదర్శం, అనుసరణీ యం, స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

అల్లూరి జీవితం అందరికీ ఆదర్శం

విశాలాంధ్ర-వేంపల్లె: స్వాతంత్ర్య సమర యోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతా రామ రాజు జీవితం అందరికీ ఆదర్శమని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి కొనియా డారు. అల్లూరి జయంతిని పురస్కరించుకుని ఆయన మాట్లాడుతూ విశాఖ మన్యం ప్రాంతంలో గిరిజనులపై ఆంగ్లేయులపై సాగిస్తున్న ఆర్థిక సాంఘిక, దోపిడీకి వ్యతిరే కంగా సాయుధ పోరాటం చేశారన్నారు. 27సంవత్సరాల వయసులోనే అశువులుబాసి అమరుడయ్యాని తెలిపారు. సీతారామరాజు పోరాట పటిమ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయ మని ఆయన వెల్లడించారు.

ఉజ్వల జ్యోతి వంగవీటి మోహన రంగా

విశాలాంధ్ర-రాజంపేట : ఆరని ఉజ్వల జ్యోతి వంగవీటి మోహనరంగా అని బలిజ సేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సంబావు వెంకటరమణ తెలియజేశారు. వంగవీటి మోహనరంగా 77వ జయంతిని పురస్కరిం చుకుని గురువారం గీతాంజలి జూనియర్ కళాశాలలో బలిజ సేన ఆధ్వర్యంలో వంగవీటి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బలిజ సేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సంబావు వెంకటరమణ మాట్లాడుతూ తరాలు మారినా గుర్తుండిపోయే పేరు వంగవీటి అని, ఆయన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిరుపేదల పెన్నిధి, మొక్కవోని ధీరుడు అని కొనియాడారు. లక్షలాదిమందికి అండగా నిలబడి ఆయన ఆదర్శప్రాయుడయ్యారని తెలిపారు. ఆ మహనీయుడికి నివాళు లర్పించడం గర్వకారణమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బలిజ సేన అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, న్యాయవాదులు కృష్ణ కుమార్, చంద్రమౌళి, బలిజ సేన ప్రతినిధులు ప్రతి సుబ్బ రాయుడు, నీలి రవీంద్ర బాబు, అబ్బిగారి గోపాల్, సుబ్బ నరసయ్య, చల్లా సుధాకర్, వినయ్ బాబు, సుదర్శన్ థియేటర్ అధ్యక్ష, ప్రభాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

హిందూ సమాజానికి రాహుల్ క్షమాపణ చెప్పాలి

విశాలాంధ్ర-వేంపల్లి: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత గాంధీ హిందూ సమాజానికి మా పని చెప్పాలని హిందూ ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఇటీవల రాహుల్ గాంధీ హిందూయిజంపై చేసిన వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ వేంపల్లి లో గురువారం వారు నిర సన వ్యక్తం చేశారు. నాలుగు రోడ్ల కూడలి వద్ద రాహుల్ దిష్టి బొమ్మను దహనం చేశారు. అనంతరం బి.జె .పి. జిల్లా ఉపాధ్యక్షు రాలు సుష్మ మాట్లాడుతూ రాహుల్ గాంధీ మొత్తం హిందూ సమాజాన్ని హింసాత్మకంగా పిలిచారన్నారు. , ఇది హిందువుల మనోభావాన్ని అవమానించడమేనని తెలిపారు. పార్లమెంట్ లో ప్రజల సమస్యలపైన పోరాడకుండ ఇలాగ లేని సమస్యలని సృష్టిస్తూ రాహుల్ గాంధీ భారత దేశానికి అపకీర్తి పేరు తీసుకు రావటం ఏ మాత్రం మంచిది కాదని తెలిపారు. హిందువుల పైన ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ వెంటనే భారత దేశానికీ, హిందువుల అందరికి క్షమాపణ చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమం లో బి.జె .పి. జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి ప్రసాద్ గారు , బి.జె.వై. ఎం. రాష్ట్ర కార్యదర్శి సునీల్ కుమార్ మరియు హిందూ ఐక్య వేదిక నాయకులు దొంతు సుమన్, వినోద్ కుమార్, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రభుత్వ పురుషుల కళా శాల (స్వయం ప్రతిపత్తి) కడప ఎన్ఎస్ఎస్ విభాగం వారు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను కళా శాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమ ముఖ్య అతిథి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డాక్టర్ జి.రవీంద్రనాథ్ అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బ్రిటీష్ వారిని ఎదిరించిన విప్లవ వీరుల్లో ప్రముఖుడు 27 సంవత్సరాల వయసులో దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహావీరుడు అల్లూరి సీతారామరాజు అని తెలియ జేశారు. అదేవిధంగా ఆయన త్యాగనిరతిని, పోరాట పటిమను గురించి ఎన్ఎస్ ఎస్ విభాగం వాళ్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు. సీతారామరాజు దేశభక్తిని ఈనాటి యువత ఆదర్శంగా తీసుకుని విజయపథంలో పయనించాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎన్ఎస్ఎస్ పిఓలు పి.శివరామకృష్ణ, డాక్టర్ అంకాల నాగరాజు, లీల వర్ధిని, అధ్యాపకులు, అధ్యాపకేత్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారు.

గుక్కెడు మంచినీళ్లు ఇవ్వండి మహాప్రభో ..

ఎస్కేఆర్ నగర్ మహిళలు నిరసన

విశాలాంధ్ర-సిద్ధవటం : సిద్ధవటం మండలం మాధవరం,1 మేజర్ గ్రామ పంచా యతీ ఎస్ కే ఆర్ నగర్ నందు గత కొన్ని రోజుల నుండి మా ప్రాంతంలో మంచినీళ్లు రావడం లేదని మహిళలు ఖాళీ బిందెలతో గురువారంనిరసన వ్యక్తం చేశారు. గుక్కెడు మంచినీళ్లు ఇవ్వండయ్యా మా దాహార్తిని తీర్చండి అంటూ అధికారులకు విన్నవించుకున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రతిరోజు బాగుండావా అక్క బాగుండావా చెల్లి అంటూ మా పార్టీకి ఓటు వేయండి అంటూ ప్రదర్శనలు చేసిన నాయకులు ఈరోజు కంటికి కనపడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు మా ప్రాంతంలో మంచినీటి సమస్య పరిష్కారం చేయకపోతే సచివాలయం దగ్గర ధర్నా చేస్తామని అన్నారు నిరుపేదలైన మేము మంచినీళ్లు కొనుక్కుంటున్నామని అంగన్వాడి స్కూలుకు కూడా మంచినీళ్లు లేవని పిల్లల తల్లులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ సెక్రెటరీ లక్ష్మి నరసయ్యను వివరణ కోరగా మాధవరం గ్రామపంచాయతీ ఎస్ కే ఆర్ నగర్ నందు మంచినీటి సమస్య ఒక వారంలో పరిష్కారం చేస్తామని ఆయన అన్నారు.

విద్యతోపాటు సంస్కారం కూడా విద్యార్థులకు అలవర్చుకోవాలి

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేటలోని డిబి ఎస్ పల్లి ప్రాథమిక పాఠశాల నందు నేడు విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బ య్య గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విజన్ సేవా సంస్థ అధ్యక్షులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడు తూ విద్యార్థుల ఎదుగుదలలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు పాత్ర ఎంతో ఉందని ఎందుకంటే తల్లిదండ్రులు ప్రవర్తన క్రమశిక్షణ ఇంట్లో వారి నడవడిక విద్యార్థుల పైన ఎంతో ఉంటుందని కావున తల్లిదండ్రులు అందరు కూడా ఇంట్లో మంచి సహృద్భావ వాతావరణ ఏర్పరచుకొని పిల్లలతో స్నేహంగా ఉంటూ వారికి మంచి క్రమశిక్షణ మంచి అలవాట్లు ఇంటి నుంచే మొదలు కావాలని అన్నారు పాఠశాలకు వచ్చిన తర్వాత ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉందని ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువమంది ఆర్థి క ఇబ్బందులు ఉన్నవారే తమ పిల్లలను బడికి పంపిస్తున్నారు కాబట్టి రేపు వారు ఈ దేశ ఉత్తమ పౌరులుగా ఎదగాలంటే ఉపాధ్యాయుడు పాత్ర ఎంతో ఉంటుందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు కార్యక్రమం అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు విద్యా సామగ్రిని పంపిణీ చేయడం జరిగింది. పాఠశాలలో చదువుతూ మోడల్ స్కూల్ కు ఎగ్జామ్ కు రెండవ ర్యాంకు మరియు 27వ ర్యాంకు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అంద జేయడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రు లతో పాటు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మాదాలసా స్వర్ణలత చంద్రారెడ్డి సుబ్రమణ్యం రెడ్డి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

కడపను అన్ని విధాల అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే మాధవి రెడ్డి

విశాలాంధ్ర-కడపకార్పొరేషన్: కడప నగర పాలక సంస్థ లో నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్ర కృష్ణ చైతన్య రెడ్డిలు అన్నారు. గురువారం కడప నగరపాలక సంస్థనగర కార్యాల యంలోని సమావేశ మందిరంలో డిప్యూటీ మేయర్ ముంతాజ్‌బేగం అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో టీచర్ల కొరత ఉందని సభ్యులు అన్న మాటలకు త్వరలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా పోస్టుల భర్తీ చేయనున్నారు. గత వైసిపి ప్రభుత్వం లో ఎటువంటి డిఎస్సి నిర్వహించక పోవడంతో ఈ సమస్య వచ్చింది అన్నారు. నగర పరిధిలోని 16 డివిజన్లో స్మశానం వైయస్సార్ నగ ర్, నాన్నాపల్లె కార్పొరేషన్ లోని ప్రాంతాల్లో స్మశా నాలు లేవని ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సభ్య లు తెలుపగా సంబంధిత అధికారులను తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అలాగే వైయ స్సార్ కాలనీ వద్ద తెలుగుదేశం ప్రభుత్వంలో స్మశానా నికి తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసుల రెడ్డి కొంత స్థలాన్ని కేటాయించాగా అది ఇప్పుడు కబ్జాకు గురయింది పరిశీలించగలరని అధికారులకు ఆదేశించారు. కమలాపురం ఎమ్మెల్యే పుత్ర కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ కడప అభివృద్ధి కోసం జనరల్ ఫండ్ పైనే ఆధారపడకుండా ముఖ్య మంత్రి చంద్రబాబు నా యుడుతో మాట్లాడి కడప నగరం అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేస్తామంటూ చెప్పడంతో సభ్యులంద ఒక్కసారి చప్పట్లతో మారుమోగింది. 35 వ డివిజన్ నకాష్ లోని కబరస్థాన్ కాలువ నీరు చేరి ఇబ్బందికరంగా ఉందని సభ్యులు తెలుపగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో స్థానికులకు మాటిచ్చానని తప్పక పరిష్కరిస్తానన్నా రు. సమావేశంలో ఎమ్మెల్యే మాధవీరెడ్డి, టీడీపీకి చెందిన ఏకైక కార్పొరేటర్ ఉమాదేవి మధ్య కొద్దిసేపు వాగ్వివాదం చోటుచేసుకుంది. తన డివిజన్‌లో పింఛన్ల పంపిణీలో తనకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదంటూ 49వ డివిజన్ కార్పొరేటర్ ఉమాదేవి ప్రశ్నించగా, ఎమ్మెల్యే వస్తున్నారని తెలుసుకదా నీవే స్వచ్ఛందంగా వచ్చి కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉందని బదులిచ్చారు. కడప నగరంలోని అన్ని కూడళ్ళు అభివృద్ధి చెందాయి కానీ నగరంలోని అప్స ర సర్కిల్ మాత్రం నేను చిన్నప్పుడు నుంచి చూస్తున్న ఇప్పటికీ అలానే ఎందుకు సర్కిల్ చేయలేదని ప్రశ్నించారు.అలాగే మహిళా కార్పొరేటర్లకు కార్పొరే షన్ కార్యాలయంలోకి అనుమతించక పోవడం, టీడీపీ నాయకులు ఏకంగా సమావేశంలో పాల్గొనడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. ఈ సమావేశంలో పలువురు కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ జయప్రదం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పరీక్ష నిర్వహించడంలో విఫలమైం దని ఎన్నో అవకతవకలతో బాధ్యత రహితంగా పరీక్షలు నిర్వహించడం ఎంతో బాధాకరం అని, నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలను కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా సిగ్గు వదిలి నీట్ పరీక్ష పైన సమగ్రమైన విచారణ జరిపి నిందితులకు చట్టపరమైన తగిన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా నీట్ ఎగ్జామ్ రాసిన బాధితులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని, ఎన్‌టీఏ లాంటి అసమర్థత సంస్థలను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేస్తూ బంద్ చేయడం జరిగింది. నీట్ లాంటి పేదలకు ఊరట కలిగించే పరీక్షలను ఇలా అవకతకులతో జరపడం ప్రభుత్వాలకు సిగ్గుచేటని అదేవిధంగా అధికారంలోకి వస్తే కేంద్రం మెడలు వంచుతాం అనే రీతిలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలకు ఇప్పుడు తను చేస్తున్న పనులకు సంబంధం లేదని, అలాగే నీట్ పరీక్ష పై ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్క మాటైనా మాట్లాడిన పాపను పోలేదని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సమగ్ర విచారణ జరిపే విధంగా చర్యలు తీసుకోవాలని, నీట్ పరీక్షను ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంలో నిర్వహించుకునే విధంగా జీవోలను పాస్ చేయాలని ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేస్తున్నాం. ఈ బంద్‌కు సహకరించిన ప్రతి ఒక్కరికి ఎస్ఎఫ్ఐ తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వంశీ, చారీ, సుభాన్, హరి ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

కొండూరు వాసి కువైట్‌లో గుండెపోటుతో మృతి

విశాలాంధ్ర-అట్లూరు : మండలంలోని కొండూరు గ్రామం కొత్తకోటపాడు కాలనీ వాసి గురువారం గంప చిన్న నరసింహులు కుమారుడు గంప చిన్నపెం చలయ్య 55 వయసు ఆకస్మికంగా కువైట్ గ్రీన్ అధాన్ వైద్యశాలలో గుండె సర్జరీ జరుగుతుండగా ఆకస్మికంగా మృతి చెందారు. వివరాల్లోకి వెళితే గంప చిన్న పెంచలయ్య జీవనోపాధి నిమిత్తం గత 25సంవత్సరాల నుండి ఇండియానుండి కువైట్ కు వస్తూ పోతూ వెళ్లేవారు. కువైట్ లో గృహ నిర్మాణ పనుల వద్ద బుధవారం గుండె పోటు వస్తుందని తమ కుమారులకు వాయిస్ మెసేజ్ పెట్టి ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి గురువారం గుండెకు సర్జరీ జరుగుతుండగా అకస్మాత్తుగా మృతి చెందారు. పెంచలయ్య మృతితో కొండూరు గ్రామంలో విషాదఛా యలు అలుము కున్నాయి. మృతునికి భార్య ఇద్దరు కుమారులు కుమార్తె కలరు. మృత దేహాన్ని నేడు ఇండియాకు తీసుకొచ్చేం దుకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నట్లు మృతుని సమీప బంధువు బత్తల వెంకటసుబ్బయ్య తెలిపారు.

మోడీజీ నిన్నుగద్దె దింపుదాం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : మోడీ ప్రభు త్వం లీకులకు, మోడల్ గానీ, అభివృద్ధి కి కా దు అని అన్నా రు. పేద బడు గు బలహీన విద్యార్థుల ప్రాణాలతో మోడీ ప్రభుత్వం ఆడు కోవడం సిగ్గు చేటు అని అన్నారు. ఇప్పటి కైనా మీ బిజెపి బడా బాబుల పిల్లలకు ప్రశ్న పత్రాలు అమ్ముడం, మరియు వారి పిల్లలకు కొమ్ము కాయడం ఆపాలని మామిళ్ళ బాబు అన్నారు. వెంటనే బిజెపి ప్రభుత్వం దేశ వ్యాప్తంగా నీట్ ను రద్దు చేయాలనీ డిమాండ్ చేస్తున్నాం. లేదంటే మోడీ జీ, రాజీనామా చేయాలనీ మామిళ్ళబాబు అన్నారు. అంతే కాకుండా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నీట్ పైన మాట్లాడక పోవడం సిగ్గు చేటు అని అన్నారు. బహుశా నీట్ పైన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఏమైనా మాట్లాడి తే సిబిఐ, ఈడి మోడీ పంపిస్తారు అని భయపడి మాట్లా డక పోవడం లేదని ఎన్ఎస్‌యుఐ కడప జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు మాట్లాడారు.

ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

విశాలాంధ్ర- సిద్దవటం : సిద్దవటం మండలం భాకరాపేట సమీపాన ఉన్న పోలీస్ పటాలయంలో గురువారం అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో పటాలయం అడిషనల్ కమాండెడ్ డి నాగేశ్వరప్ప అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ కమాండెడ్ జయ ప్రసాద్ ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు,సిబ్బంది పాల్గొన్నారు.

మన్యం వీరుడికి ఘన నివాళులు

విశాలాంధ్ర –రాజంపేట: మన్యం వీరుడు, విప్లవ

జ్యోతి స్వాతంత్ర సమరయోధు దు అతి చిన్న వయసులోనే బ్రిటిష్ వారికి ఎదురొడ్డి స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన అల్లూరి సీతారా మరాజు జయంతి సందర్భంగా గురువారం తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధికార ప్రతినిధి అద్దేపల్లి ప్రతాప్ రాజు, పట్టణ అధ్యక్షుడు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇదిమడకల కుమార్, పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు అనసూయమ్మ, సుబ్బలక్ష్మమ్మ, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వ కార్యదర్శి రామనగర్ నరసింహ, మండెం అబుబకర్, కరీం, ఇన్చార్జ్ రామ గోవిందరాజు, తెలుగు ఉపాధ్యక్షులు జనార్దన్ రాజు, పార్లమెంటు బీసీ సెల్ కార్యదర్శి బోగ మురళి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చెప్పలి కేశవ, హెచ్ చెర్లోపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు విజయరామరాజు, బూత్ కన్వీనర్లు రాజేంద్ర, సురేష్ రాజు, బాలసుబ్రమణ్యం రాజు, పీవీ నరసింహారావు, మురళి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో : భారతీయ జనతా పార్టీ

ఆధ్వర్యంలో గురువారం పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి బంగ్లా దగ్గర ఏర్పాటు చేసిన అల్లూరి సీతా రామరాజు విగ్రహం వద్ద అల్లూరి 127 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర నాయకులు పోతుగుంట రమేష్ నాయుడు పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పొట్టిపోగుల ఆదినారాయణ బిజెపి కిసాన్ మోర్చా – రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీ. పాపయ్య రైల్వే కోడలు అసెంబ్లీ ఓ కన్వీనర్ గాజుల శ్రీనివాసులు బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి రమణ బిజెపి మండల – ఉపాధ్యక్షులు డాక్టర్ రేణు ప్రసాద్ రాజు బిజెపి పార్లమెంట్ నాయకులు తోట నగేష్ బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టీ. హరి ప్రసాద్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు.

పోరుమామిళ్లలో: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

కార్యాలయం నందు ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి అల్లూరి సీతారామరాజు127 జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మాజీ పంచాయతీరాజ్ ప్రభుత్వ సలహాదారులు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ పంగా గురివి రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రాళ్లపల్లి నరసింహులు, పిచ్చిరెడ్డి, వార్డు నెంబర్ హుస్సేన్ పీర, జడ్పీహెచ్ విద్యా కమిటీ చైర్మన్ చిన్న గురప్ప, ఆర్ రమణయ్య, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

రైల్వేకోడూరులో: స్వాతంత్ర సమరయోధులు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో నవతరానికి నాంది పలకాలని తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి సతీమణి మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి పిలుపునిచ్చారు. గురువారం అల్లూరి 127వ జయంతి సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంగ రాజు రవికుమార్ రాజు ఆధ్వర్యంలో టోల్ గేట్ వద్ద జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మొదట అల్లూరి కాంస్య విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పోతురాజు నవీన్, నార్జాల హేమరాజ్, బత్తిన ఆనంద్ యాదవ్, లాల్ బాష, గంగరాజు వెంకటేశ్వరరాజు, కంచిరాజు రామరాజు, బత్తిన వేణుగోపాల్ రెడ్డి,పిఐటి శివశంకర్ రాజు, పనతల సురేష్, దాసరాజు జయ ప్రకాష్ నారాయణ వర్మ,నాగినేని బాలసుబ్రమణ్యం, తోట శ్రీనివాసులు, తిరుపతి శేఖర్, కొలవల సుబ్బరామిరెడ్డి,

ముప్పాల రాజశేఖర్ రాజు, తదితరులు పాల్గొని అల్లూరికి నివాళులర్పించారు.

ప్రొద్దుటూరులో: పట్టణంలోని స్థానిక రామేశ్వరం బాల

బాలికల గ్రంథాలయంలో గురువారం అల్లూరి సీతారామరాజు 127వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలతో అలంకరించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రమణ్యం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్మాస్టర్ రాజశేఖర్ రాజు, అధ్యాపకుడు పి.శివశంకర్, గ్రంధాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీం సాహెబ్, రవిబాబు, విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

గాలివీడులో : మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు ఆంధ్రుల అభిమన్యు డని, ఆయన ఆంధ్రుడు అయి

నం దుకు మనమందరం ఎంతో గర్వపడాలని తాసీల్దార్ శ్రీనువాసులు ఉద్ఘాటించారు. గురువారం మండలకేంద్రంలోని స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శ్రీ అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం సిద్దిస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడని ఆయన సేవలను కొనియాడారు. ఈకార్యక్రంలో ఆర్.ఐ బాలజీ,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయం ఆకస్మికంగా తనిఖీ

విశాలాంధ్ర–పెద్దమండ్యం : మండలములోని కోట కాడ పల్లి సచివాలయం ను ఎంపీడీఓ వెంకట్రామయ్య గురు వారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు, ఈ సందర్భం గా ఆయన పలు రికార్డులు తనిఖీ నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి పౌష్టిక ఆహార పంపిణి గురించి విచారించారు, పంచాయతీల్లో పారిశుధ్య పనులు నిర్వాంచాలని, దోమలు నివారణకు చర్యలు తీసుకోవాలిని ఆయన ఆదేశించారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు ఓబుళమ్మ, బాలాజి, వెల్ ఫేర్ అసిస్టెంట్ రామాంజులు సచివాల యం, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

పశు వైద్యశాలను తనిఖీ చేసిన డిప్యూటీ డైరెక్టర్

విశాలాంధ్ర–పెద్దమండ్యం : మండలములో ని వెలి గల్లు, పెద్ద మండ్యం పశు వైద్యశా లను మదనపల్లి పశు వైద్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సత్యనారాయణ గురువారం తనిఖీ నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి లో పలు రికార్డులు తనిఖీ చేసి సిబ్బంది కి సూచనలు ఇచ్చారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రస్తుతం పాడిపశువుల్లో బొబ్బల వ్యాధి వ్యాపించడం జరుగుతుంది అని వాటి నివారణ కోసం టీకాలు వేయడము జరుగుతుంది అని ఆయన అన్నారు పశువుల్లో బొబ్బల వ్యాధి వ్యాపించిన పశువులకు జ్వరం రావడం, ఒళ్ళుఅనంత కానుతులు ఏర్పడం, కానుతులు నుంచి చీము కారడము వంటి లక్షణాలు ఉంటాయి అని అయన పేర్కొన్నారు, అందువల్ల పాడిరైతులు తమ పశువులు కు టీకాలు వేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ విక్రమ్ రెడ్డి, డాక్టర్ ఉసమాన్ పశువైద్య సిబ్బంది బాబు నాయక్, కె అమర నాథ్, సురేంద్ర నాయక్, విశ్వనాధ్ దేవశ్రీ,షకీలా మధు, దేవేంద్ర, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలికల కళాశాలలో అతిథి అధ్యాపకులకు ఆహ్వానం

విశాలాంధ్ర–కడప కలెక్టరేట్ : నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో వాణిజ్యశాస్త్రం, భౌతిక శాస్త్రం, ఆధునిక భాష ఉర్దూకు అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు చిమ్మని సూర్యారావు తెలిపారు. అర్హతలు మాస్టర్ డిగ్రీ నందు 50శాతం మార్కులు కలిగి ఉండాలని మహిళలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. దరఖాస్తులను ఈ నెల 6వ తేదీ నుండి 9వతేదీ వరకు స్వీకరిస్తామని దరఖాస్తుల పరిశీలన 11వ తేదీ కళాశాల నోటీసుబోర్డులో వేయడం జరుగుతు దన్నారు. 12వ తేదీన ఇంటర్వ్యూ, డెమో క్లాసులు నిర్వహించి అదే రోజు అభ్యర్థులను ఎంపిక చేస్తామని ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

వివేకానందని ఆదర్శంగా తీసుకోవాలి



విశాలాంధ్ర–కాశినాయన స్వామి వివేకా నందు డిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని వివేకానంద సేవాశ్రమం వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఓబులాపురం సమీపంలో గల సగిలేరు నది ఒడ్డున ఉన్న వివేకానంద సేవాశ్రమంలో స్వామి వివేకానంద 122 వ వర్ధంతిని నిర్వహించారు. ఆశ్రమం నిర్వాహకులు, ఆశ్రమవాసులు వివేకానంద విగ్రహాన్నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు శ్రీలక్ష్మి రెడ్డి, నాగభూషణం, శేషగిరిరావు, వెంకటేశ్వరు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ఉచిత పాలసీని ప్రకటించడం ఆనందదాయకం

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రొద్దుటూరు ఏరియా సమితి గురువారం అభినందనలు తెలియజేశారు. 3వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయ ఉడు ఇసుక ఉచిత పాలసీని ప్రకటించడం జరిగిందని, అందుకు రాష్ట్ర వ్యాప్తంగా భవననిర్మాణ కార్మికులకు ఆనందదాయకం అని, అందువలన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పీఎస్ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద జరిగిన కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రొద్దుటూరు ఏరియా సమితి అభినందనలు, కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూ రు ఏరియా ప్రధాన కార్యదర్శి పూసల చిన్న ఓబన్న (యేసోబు) మాట్లాడుతూ మొన్నటి ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో పెట్టిన విధంగా భవననిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును త్వరగా పునరుద్ధరించాలని ఆ బోర్డులో ఉద్యోగుల కొరతను తీర్చి మెరుగైన సౌకర్యాలను కల్పించాలని పెండింగ్ లో ఉన్న క్లైములను పింఛన్లను, డెలివరి క్లైమ్‌లను పెళ్లి కానుకలను కార్మిక సంక్షేమ బోర్డు నుండి కార్మికులకు అందే విధంగా కల్పించాలని అదేవిధంగా సిమెంట్, ఇనుము, ముడి సరుకుల ధరలను తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి యేసోబు, గౌరవ సలహాదారులు ఓబులేసు, సలహాదారు వెంకటకృష్ణ, మేస్త్రీ, బేల్దారి, పెయింటింగ్ మేస్త్రీ, చంద్ర కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

..బంద్ విజయవంతం

(మొదటి పేజీ తరువాయి) చేశారు. దేశవ్యాప్తంగా మూసివేసిన ఉన్న ప్రభుత్వ పాఠశాలలను తిరిగి కొనసాగించాలి, యూనివర్సిటీ కేంద్రాలలో విద్యార్థుల పైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నారని వెంటనే ఉపసంహరించుకోవాలని, పి.హెచ్.డి స్కాలర్లకు ఫెలోషిప్లు పెంచాలని మౌలానా ఆజాద్ నేషనల్ ఫెలోషిప్లు కొనసాగించాలని, డిమాండ్ చేశారు. అదే విధంగా బిజెపి ప్రభుత్వం గుజరాత్ మోడల్గా చూపిస్తున్న నేపథ్యం లో 11 సంవత్సరాలలో 11 పేపర్లు లీక్ చేసి 201 సభ్యుల పైన కేసు నమోదు చేసినట్టు ఆ యొక్క రాష్ట్ర శాసనసభ లో తెలపడం మరియు 15 రాష్ట్రాల్లో ఉన్నత విద్యకు సంబంధించిన పేపర్లు లీక్ కావడం మోదీ అత్యంత పితిపాత్రుడు సెకండరీ సర్వీస్ బోర్డ్ చైర్మన్ అశిత్ ఓరా లాంటి వాళ్ల రాజీ నామా విద్యార్థుల ప్రతిభను అమ్ముకుంటున్న నేపథ్యం కనబడడం లేదా అని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం పునరా లోచన చేయాలని వైద్య రంగాన్ని కాపాడాలని ఉన్నత విద్య ప్రమా ణాలను కాపాడాలని బిజెపి వైఖరి మార్చుకోకపోతే పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి కే శివశంకర్ నగర అధ్యక్షుడు బి అరుణ్ అకిరానంద్ శివతేజ మస్తాన్, ఎస్ఎఫ్ఐ నగర నాయకులు మనోజ్ పీఆర్ఎస్వైఎఫ్ నాయకులు వేణు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన డ్వాక్రా ఆనిమేటర్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డిని పట్టణంలోని ఆయన కార్యాలయంలో మండల సమాఖ్య డ్వాక్రా ఆనిమేటర్లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం పెళ్లికానుక, భీమా పథకాలు రద్దు చేసిందని, నేడు మళ్లీ ఆ పథకాలను పునరుద్ధరించడమే కాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో డ్వాక్రా రుణాలను పెంచుతూ పేదవాటి ఇంట వెలుగులు నింపారని డ్వాక్రా ఆనిమేటర్లు అందరూ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డికి, ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్యలను కలిసి ఆనందం వ్యక్తం చేశారు.

రెడ్డి కొట్టాల పాఠశాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - కాశినాయన : కాశినాయన మండలంలోని రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలను ఎంఈఓ నిర్మల గురు వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని పలు రికార్డు లను పరిశీలించి నూతనంగా పాఠశాలలో చేరిన మరియు టీసీలు తీసుకువెళ్లిన విద్యార్థుల వివరాలను ప్రధానోపాధ్యా యులు రవీంద్రబాబును అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించి ప్రతిభ చూపిన విద్యార్థులను ఎం.ఈ.ఓ. అభినందించారు. పాఠశాలలో పనిచేస్తున్న ఆయా,వంట నిర్వాహకులతో మాట్లాడి వారికి పలు సూచనలు చేశారు. ప్రస్తుతం డయేరియా విజృంభిస్తున్నందున పాఠశాలలో పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. బాత్రూము లను,నీటి కొళాయిలను ఎం.ఈ.ఓ. పరిశీలించారు. నీళ్ల ట్యాంకులను ప్రతి రెండవ, నాలుగవ శుక్రవారం శుభ్రం చేయా లని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దాదా పీర్,వాకా చంద్రశేఖర్, మహేష్ కుమార్,సురేష్ కుమార్, విజయలక్ష్మి, పరిమళజ్యోతి, ఆయా,వంట నిర్వాహకులు విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

..అర్హులకు న్యాయం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి) ప్రభాకరకు పింఛన్లు తమ గ్రామంలో అక్రమాలు చోటుచేసుకున్నాయని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు ఎంపీడీవో అన్నమయ్య జిల్లా కలెక్టర్ డి ఆర్ డీఏ పిడికి ఈ నెల 13వ తేదీన ఎంపీడీవో ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ మేరకు గురువారం జెసి పర్యన అహ్మద్ ఖాన్ ఆ గ్రామంలోని వడ్డేపల్లి హసనాపురం ఎర్రంగి వాండ్ల. చీకటి వాండ్ల పల్లి. కుమ్మరపల్లి. గ్రామాల్లో ఆయన పర్యటించి పింఛన్ లబ్ధిదారులను విచారించారు. పింఛన్ల అక్రమాలపై తమకు వచ్చిన ఫిర్యాదు పై గ్రామస్తులను లబ్ధిదారులను ఆయన విచారించారు. ఆ గ్రామ వెల్ఫేర్ అసిస్టెంట్ మల్లికార్జునను గ్రామంలోకి వెళ్లి విచారించి నివేదిక పంపాలన్నారు. యర్రంగి వాండ్లపల్లిలో ఒకే కుటుంబంలో ఏడు పింఛన్లు వస్తున్నాయి. జై దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఓబులమ్మ ఇన్చార్జి విఆర్వో ఫాతిమా ఎంపీడీవో కార్యాలయం ఏవో రవికుమార్. వెల్ఫేర్ అసిస్టెంట్ రామ్మోహన్. గ్రామస్తులు పాల్గొన్నారు.

11 లోపు డిగ్రీ విద్యార్థులు వైవావోస్ రుసుము చెల్లించండి

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ డిగ్రీ కళాశాలల విద్యార్థులు లాంగ్ టర్మ్ ఇంటర్న్‌షిప్ ప్రాజెక్ట్ నివేదికను సమర్పించి వైవా-వోస్ కు హాజరుకాని విద్యార్థుల కోసం వై వి యు అవకాశం కల్పిస్తోందని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్ ఈశ్వర్ రెడ్డి తెలిపారు. రుసుం ఆన్‌లైన్ ద్వారా ఈనెల 11తేదీ లోపు చెల్లిస్తే జిల్లా కేంద్రంలోని ఒక సెంటర్లో వైవా-వోస్ నిర్వహిస్తామన్నారు. తేదీ ఎప్పుడన్నది తర్వాత తెలియజేస్తామన్నారు. అలానే వైవా-వోస్ జరిగే సమయంలో లాంగ్ టర్మ్ ఇంటర్న్‌షిప్ ప్రాజెక్ట్ రికార్డ్ హార్డ్ కాపీని విద్యార్థులు సమర్పించాల్సి ఉంటుందన్నారు. లాంగ్ టర్మ్ ఇంటర్న్‌షిప్ ప్రాజెక్ట్ పూర్తి చేసి, ఆరో సెమిస్టర్ ఫీజు ఇదివరకు చెల్లించని విద్యార్థులు వెంటనే రుసుము చెల్లించి సర్టిఫికెట్లను అందజేయాలని సూచించారు.

ఎమ్మెల్యేచే విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేత

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని పెద్ద చెప్పలి గ్రామంలోని జడ్పీహెచ్ ఉన్నత పాఠశాలలో గురువారం కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి చేతుల మీదుగా పదో తరగతిలో మండల స్థాయి ప్రథమ స్థానంలో నుంచి విద్యార్థులకు ప్రోత్సాహకాలు బహుమతులను అందజేశారు. పుత్తా మారుతి మోహన్ రెడ్డి జ్ఞాపకార్థం తండ్రి పుత్తా ఎల్లారెడ్డి కుమారుడు జ్ఞాపకార్థం సభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన అన్నారు తల్లితం డ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలని ఆయన విద్యార్థు లు కోరారు విద్యార్థిని విద్యార్థులు చిన్న వయసు నుంచే చదువును కష్టంగా లేకుండా ఇష్టంతో చదువును అభ్యసించా లన్నారు. ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న విద్యార్థు లకు మరింత ప్రోత్సాహంగా వారి చదువుకు అండగా నిలిచి వారిని ప్రోత్సహిస్తు బహుమతులు ప్రధానం చేయడం ఆనందకర విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరును ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుదాం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలాన్ని అన్నింటిలో ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుదామని డ్వామా పిడి మద్దిలేటి పిలుపునిచ్చారు. గురువారం ఎంపిడిఓ కెవి సుబ్రమణ్యం అధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం పైన సమావేశ హాలులో నీతి అయోగ్ పై జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాన మంత్రి దామోదర్ దాస్ నరేంద్ర మోడి ప్రవేశపెట్టిన నీతి అయోగ్ పథకం కింద రైల్వేకోడూరు ఎంపికైందన్నారు. నీతి అయోగ్ పథకంలోని 40 అంశాలలోని 6 ముఖ్య అంశాలు ఆరోగ్యం, వ్యవసాయం, పరిశుభ్రత,మంచినీరు, విద్య, అభివృద్ధి సాధికారితకు కృషి చేయాలని కోరారు. అన్ని శాఖల అధికారులు అందరూ కలిసి సమన్వయంతో పని చేసి అభివృద్ధిని సాధించాలన్నారు. ఈ కార్యక్రమం 4 జూలై నుండి సెప్టెంబర్ 30 వరకు కొనసాగుతుందన్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ మహమ్మద్ ఖాన్, స్పెషలాఫీసర్లు నీతి అయోగ్ అభివృద్ధి పై రివ్యూ సమీక్షలు నిర్వహించడమే కాకుండా ఆకస్మిక తనిఖీలు జరుగుతాయన్నారు. అభి వృద్ధిపై అధికారులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశం అనంతరం అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, విద్యార్థులు,అంగన్ వాడి కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, సర్పంచ్ బుడిగి శివయ్య, ఎంపిడిఓ కెవి సుబ్రమణ్యం, ఆర్‌డబ్ల్యుఎస్ డిఇఇ మహేశ్వర, ఎఇ లు కలమల వెంకట రమేష్, వైవి సుబ్రమణ్యం, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కామేశ్వరరావు, టైపిస్టు ఎం నాగరాజు, ఎంఇఓ సుందరబాబు, వెలుగు ఎపిఎం రవికుమార్, ఎఓ సుధాకర్, అంగన్‌వాడి కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

స్టాఫ్ డయేరియాపై అవగాహన

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని గ్రామాల వారీగా ఇంటింటికి తిరిగి ప్రజల ఆరోగ్యం పై అతి సార వ్యాధుల పట్ల జాగ్రత్తగా పాటించాలని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు సమావేశంలో ముఖ్య అతిథులుగా మండల సోషల్ ఆఫీసర్ నరసింహారెడ్డి, ఆర్డబ్ల్యుఎస్ డి ఈ, శివ రుద్ర గౌడ్, మండల అభివృద్ధి అధికారి, శివ మల్లేశ్వరప్ప కలిసి సమావేశాన్ని నిర్వహించారు ప్రతిరోజు ప్రజల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని హెల్త్ సిబ్బందితో ముచ్చటించారు అనంతరం స్టాఫ్ డియేరియా వైద్యాధికారి పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖ అధికారులు వారి సిబ్బందితో కలిసి కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే సీజన్ ను బట్టి ప్రతి గ్రామంలో విష జ్వరాలు చూడకుండా జాగ్రత్తలు పాటించాలని వైద్యాధికారులు సిబ్బంది ద్వారా ప్రజల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సీజన్లో వ్యాధులు చూడకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు ప్రజలకు అందుబాటులో మందులు ఉంచుకోవాలని జులై 1 నుండి 30వ తేదీ వరకు జరగబోయే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రతి గ్రామంలో ఏఎన్ఎం వైద్యాధికారి గ్రామాలలోకి వెళ్లి ప్రజల ఆరోగ్య సమస్యలను పై దృష్టి, గ్రామాలలో మంచినీరు కల్తీ లేకుండా చూడాలని కలుషిత నీరు వంటి లేకుండా ఆర్డబ్ల్యుఎస్ అధికారులు దృష్టి పెట్టి ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక చూపించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారని వారు తెలిపారు పెట్టాలని వారికి సూచిం చారు మండలంలోని వైద్యాధికారులు అందుబాటులో నుండి ప్రజాసేవ చేసే విధంగా ఉండాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఈవో పి ఆర్ డి, జాన్ కెనాల్ సాంఘిక సంక్షేమ వసతి గృహ అధికారులు అంగన్వాడి సూపర్వైజర్, శారద, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఇంజనీర్లు, హెల్త్ సిబ్బంది ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయు రాలు మృతి

విశాలాంధ్ర - కమలాపురం : నియోజ కవర్గం,కమలాపురం పట్టణంలో నివసిస్తున్న విశ్రాంత ఉపాధ్యాయు రాలు చెప్పలి సుభాషి ణి (75) అనారోగ్యంతో హైదరాబాదులో చికిత్స పొందుతూ మృతి చెందా రు. ఆమె ఉపాధ్యాయురాలుగా 1976 సంవత్సరం లో కమలాపురం పట్టణం లోని పాతబస్టాండ్ వద్ద ఉన్న మెయిన్ స్కూల్ నందు ఉపాధ్యాయురాలుగా విధులు ప్రారంభించిన ఆమె అదే స్కూల్లో 22 సంవత్సరాలు పాటు విధులు నిర్వహించారు.అనంతరం పట్టణంలోని బీడీ కాలనీలో ఉన్న ఎంపీపీ పాఠశాల నందు ఐదు సంవత్సరాలలో పాటు అలాగే వీరపునాయుని పల్లి మం, అలిదేన ఓబాయపల్లి గ్రామంలో రెండు సంవత్సరాలు పాటు తమ విధులు నిర్వహించి అదే గ్రామంలో 2007 సంవత్సరంలో పదవీ విరమణ పొందారు.విశ్రాంత ఉపాధ్యాయు రాలు చెప్పలి సుభాషి ణి మృతి చెందిన విషయం కమలాపురంలోని పూర్వ విద్యార్థులకు తెలియడంతో చెప్పలి సుభాషిణి మృతికి పట్టణంలోని పూర్వ విద్యార్థులు, పలువురు శ్రేయోభిలా షులు, బంధువులు తమ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

..సమరయోధుడు అల్లూరి

(మొదటి పేజీ తరువాయి) పూలమాలలు వేసి, పుష్పాలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుండి తరిమి కొట్టవచ్చునని నమ్మి అది ఆచరణలో పెట్టిన మహనీయుడు, గిరిజన సైన్యంతో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా తిరుగుబాటు నడిపిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి వి.బి.రాజ్ కమల్, ఎఎఒ కృష్ణుడు, ఇన్స్పెక్టర్లు, భాస్కర్, నాగేంద్ర, ఉమా మహేశ్వర్, ఆర్ఐ పెద్దయ్య, సబ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు, డిపిఒ సిబ్బంది, ఎస్ఈబి , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బంద్ విజయవంతం

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి: మండల వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యా సంస్థలు బంద్ నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు పాల్గొని మద్దతు ప్రకటించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సంచలనం రేపుతున్న నీట్ ఎగ్జాం పేపర్లలో లీకేజిని ఖండిస్తూ మరియు కేంద్ర ప్రభుత్వ సంస్థ అయినా ఎన్టీఏ రద్దు చేయాలని , నీట్ ఎగ్జామ్ బాధ్యతలు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వాలకి ఇవ్వాలని మరియు నీట్ ఎగ్జాం రీ కండక్ట్ చేయాలని,1. ఇటీవల జరిగిన నీట్ , నెట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు నష్టపరిహారం చెల్లించాలనిడిమాండ్ చేశారు.

నాడు వైసిపి ... నేడు టిడిపి నేతల దౌర్జన్యాలు, అరాచకాలు

-దీంతో ఓ బాధితురాలు తన ఇంటి పట్టా స్థలంలోనే ఆత్మహత్యా ప్రయత్నం

- 108 ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు ..- ఆమె ఆరోగ్య పరిస్థితి విషమం

- జిల్లా కలెక్టర్ ఎస్పీ స్పందించాలని బాధితురాలు బంధువులు, స్థానికుల విజ్ఞప్తి

విశాలాంధ్ర-మదనపల్లి : నాడు వైయస్సార్సీపి నేతలు కార్యకర్తలు, నేడు టిడిపి నేతల కార్యకర్తల దౌర్జన్యాలు అరాచకాలు రోజు రోజుకు పరాకాష్టకు చేరుతున్నాయి. ఓ నిరుపేదరాలకు 2014 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం ఇచ్చిన ఒకటిన్నరసెంట్ ఇంటి పట్టాను నాడు వైసిపి లీడర్లు, నేడు కొత్తగా అధికారంలోకి వచ్చిన స్థానిక తంబళ్లపల్లి నియోజకవర్గ ములకలచెరువు టిడిపి మండల కన్వీనర్ పాలగిరి సిద్దు హవా నడుస్తోంది. ప్రస్తుతం ఆయన ఆడింది ఆట పాడింది పాట. వైసీపీ నేతల కబ్జా చేసిన ఇంటి స్థలాలను ఇతను ఆక్రమించుకొని ఒక్కొక్క ఇంటి పట్టా యజమాని యజమానురాల నుంచి దాదాపు 50 వేల రూపాయల నుంచి లక్ష రూపాయలు వరకు మామూలు వసూలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అంతేకాకుండా బాధితురాలను బూతుల పురాణాలతో ఇంకా డబ్బులు తెచ్చి ఇవ్వాలని లేకుంటే మీ ఇంటి స్థలం కూడా మీకు ఇవ్వమని దళితులను పంపి వారి ద్వారా కబ్జా చేయడంతో పాటు బాధితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామని పాలగిరి సిద్దు హెచ్చరికలు జారీ చేస్తున్నాడు. ఏదైనా మాట్లాడితే టిడిపి నేతలు మంత్రుల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తారని రెవెన్యూ పోలీస్ అధికారుల లోపల భయం పుట్టింది. దీంతో టిడిపి ములకల చెరువు మండల టిడిపి కన్వీనర్ పాలగిరి సిద్దు హవా మొత్తం ఆయన మండలంలో జరుగుతుంది అనుటలో ఎటువంటి సందేహం లేదు. బాధితురాలు ఇంటి పట్టాను బాలగిరి సిద్దు కబ్జా చేసేందుకు ప్రయత్నించడంతో బాధితురాలు తన ఇంటి పట్టా స్థలంలోని పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం ప్రస్తుతం ఆమెను 108 అంబులెన్స్ వాహనం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి ఆమె పరిస్థితి కాస్త విషమంగా జిల్లా కలెక్టర్ ఎస్పీ వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయడంతో పాటు టిడిపి నేత పాలగిరి సిద్దు పై టిడిపి కొత్త ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని బాధితుల బంధువులు స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. బాధితురాలు స్వర్గీయ మాబి కుమార్తె మాబి తెలిపిన సమాచారం మేరకు వివరాల్లోకి వెళితే.... తన జీవితంలో ఎప్పటికైనా సొంత ఇంటి కల నెరవేర్చుకునేందుకు బాధితురాలు భగీరథ ప్రయత్నం చేసింది. ఈ నేపథ్యంలో 2014లో అప్పటి సీఎం నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజలకు ఒక్కొక్కరికి ఒకటిన్నర సెంటు చొప్పున 100 మంది పేద ప్రజలకు ములకలచెరువు మండలం, వినాయక నగర్ టౌన్ లెక్క దాఖలలోసర్వే నెంబర్ 418లో ఇంటి పట్టాలు అందజేశారు. అదే స్థలంలో ఖాళీగా ఉన్న రెండు పట్టాలను బాధితురాలు తలారి సునీత, తలారి మాబి లకు మంజూరు చేసింది. తలారి సునీత ,తలారి మాబి ఆ ఇద్దరు బాధిత మహిళలు ఎంతో సంతోషంతో ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి పట్టాల్లో సొంత ఇంటి కల నెరవేర్చుకునేందుకు ఇంటి నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. మొదటిగా తలారి సునీత తనకిచ్చిన ఒకటిన్నర సెంటు స్థలంలో ఫౌండేషన్ వేసింది. ఆమె పని సజావుగా జరుగుతుంది. అయితే మరో బాధితురాలు తలారి మాబి కుమార్తె తలారి రేణుక ఇంటి స్థలం పై టిడిపి ము లకలచెరువు మండల కన్వీన ర్ పాలగిరి సిద్దు కన్ను పడింది. ఎట్లాగైనా రేణుక ఒకటిన్నర సెంటు ఇంటి స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రస్తుతం సిద్దు పావులు కదుపుతున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న బాధితురాలు రేణుక తన కు ప్రభుత్వం ఇచ్చిన ఇంటి పట్టా వద్ద కు వెళ్ళింది. ఇంతలో సిద్దు ఆమెపై బూతులు పురాణం తో మొదలుపెట్టి దాటికి దిగాడు. ఇది తట్టుకోలేక బాధితురాలు రేణుక పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసింది. 108 ద్వారా ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఆమె పరిస్థితి విషమంగా ఉంది. జిల్లా కలెక్టర్ ఎస్పీ వెంటనే స్పందించి బాధితురాలు తలారి రేణుకాకు తన ఒకటిన్నర సెంటు ఇంటి స్థలంలో ఇల్లు కట్టుకునే విధంగా తగు న్యాయం చేసి కబ్జాకు ప్రయత్నించిన టిడిపి నేత పాలగిరి సిద్దు పై తగు చర్యలు తీసుకోవాలని బాధితురాలు తలారి రేణుక, స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆ దిశగా కలెక్టర్ ఎస్పీ స్పందిస్తారని ఆశిద్దాం. అయితే గత వైసిపి ప్రభుత్వం లో జరిగిన కబ్జాలు టిడిపి ప్రభుత్వం హయాంలో కూడా కొనసాగడం కొస మెరుపు.

తూతు మంత్రంగా మండల సర్వ సభ్య సమావేశం

విశాలాంధ్ర-రామసముద్రం :స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం వారం ఎంపీపీ కుసుమ కుమారి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది తూతూ మంత్రంగానే సమావేశం ముగించడం గమనార్హం ఏ శాఖ పైన కనీసం 30 నిమిషాలు చర్చ జరగకపోవడం బాధాకరం మండలంలో పలు సమస్యలు ఉన్న వాటిని ప్రస్తావించకుండానే సమావేశం ముగిసింది. ఇప్పటికే పలు గ్రామాలలో పారిశుధ్యం అటకెక్కింది అంతేకాకుండా వర్షాకాలంలోనూ తాగునీరు సమస్య ఉంది తాగునీరు పుష్కలంగా ఉన్న గ్రామాలలో నీరు వృధా చేస్తున్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం



విశాలాంధ్ర-రామసముద్రం :దేశవ్యాప్తంగా ఏ ఐ ఎస్ ఎఫ్ ఎస్ఎఫ్ఐ లతోపాటు పలు విద్యార్థి సంఘాలు గురువారం తలపెట్టిన విద్యాసంస్థల బంద్ రామసముద్రం మండలంలో విజయవంతమైంది అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఏఐ ఎస్ ఎఫ్ నాయకులు బంద్ ప్రశాంతంగా జరిగేందుకు సహకారం అందించారు.

విద్యార్థి సంఘాల బంద్ విజయవంతం

విశాలాంధ్ర-మదనపల్లి :ఐక్య విద్యార్థి సంఘాల పిలుపులో భాగంగా ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ ఐ. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మదనపల్లిలో బందును నిర్వహించడం జరిగింది. సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాధవ్, ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ నీట్ పరీక్ష లీకేజీలో భాగమైనటువంటి ఎన్ టి ఎ సంస్థను రద్దు చేయాలని అలాగే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని నీటి పరీక్ష లీకేజీ పై సమగ్ర విచారణ జరిపించాలనీ ఐక్య విద్యార్థి సంఘాల జాతీయ సమితి పిలుపు మేరకు స్థానిక మదనపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బందుకు సహకరించాయి అని అన్నారు.తదనంతరం బందు నిర్వాహణకు వెళ్తున్న ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ నాయకులను పోలీసులు అక్రమంగా అడ్డుకొని కేసులు పెడతామని బెదిరిస్తూ విద్యార్థి సంఘాల నాయకులను బెదిరింపులు గురి చేశారు అయినా కూడా పట్టు వదలకుండా కళాశాలలో పాఠశాలలో బంధు నిర్వహణలో పాల్గొని బంధువులు జయప్రదం చేయాలని కళాశాలలు పాఠశాలలు తిరుగుతూ ఉన్నటువంటి వైనంలో పోలీసులు తమ అక్రమ ఆగడాలను విద్యార్థి సంఘాల నాయకుల పైన చూపించడం జులు విధలించడం చాలా బాధాకరమైన విషమని ఆయన దుయపట్టారు అదేవిధంగా నీట్ పరీక్ష లికేజ్ కి పాల్పడిన వారి పై కఠిన చర్యలు తీసుకొని పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు న్యాయం చేయాలని అని వారు అన్నారు. మదనపల్లి లో ఉన్నటువంటి పోలీసు వ్యవస్థ విద్యార్థి సంఘ నేతలను అడ్డుకోవడం చాలా బాధాకరమని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా నీట్ పరీక్ష లీకులపై సమగ్ర విచారణ జరిపించి విద్యార్థులకు నష్టపరిహారం చెల్లించి కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయకపోతే ఇంకా పెద్ద ఎత్తున అన్ని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పార్లిమెంట్ ను ముట్టడిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వానికి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా కోశాధికారి వినయ్ మదనపల్లి నియోజకవర్గ సహాయ కార్యదర్శి కమలాకర్ , ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు విష్ణు ఉదయ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జడ్పీటిసి రాజీనామా చేయాలి

విశాలాంధ్ర-రామసముద్ర :రామసముద్రం జడ్పీటిసి రామచంద్రారెడ్డి రాజీనామా చేసి ప్రజల్లోకి రావాలని మండల మాజీ జడ్పీటిసి శివశంకర్ మాజీ తెలుగుదేశంమండల పార్టీ అధ్యక్షుడు కృష్ణంరాజు యాదవ్ మాజీ మండల తెలుగు యువత అధ్యక్షుడు స్థానికము రాజేష్ డిమాండ్ చేశారు గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల లో మదనపల్లి తెలుగుదేశం పార్టీ అప్పటి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పై అనుచిత వ్యాఖ్యలు చేయడంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.పదవికి రాజీనామా చేస్తే తప్ప మండలంలో అడుగుపెట్టనివ్వమని తెలిపారు కార్యక్రమంలో బీసీ సెల్ నాయకుడు వెంకటరమణ వాలెప్ప నాగరాజా బాలాజీ మట్లవారిపల్లి కృష్ణమూర్తి శ్రీనివాసులు రామిరెడ్డి మహేష్ రెడ్డప్ప వెంకటరమణ శ్రీనివాసరెడ్డి మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

నీట్ రాసి నష్టపోయిన విద్యార్థులకు నష్టపరిహారం చెల్లించాలి

విశాలాంధ్ర- పీలేరు :దేశవ్యాప్తంగా బంద్ లో భాగంగా పీలేరు పట్టణంలో ఉన్న అన్ని విద్యాసంస్థలు ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ,ఎన్.ఎస్.యూ.ఐ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సాయి సంపత్ ఆధ్వర్యంలో బంద్ నిర్వ హించారు..ఈ సందర్భంగా ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ,ఎన్.ఎస్.యూ.ఐ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సాయి సంపత్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నీట్ పేపర్ లేకు జరిగిందని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు మేధావులు ప్రజాసంఘాల నాయకులు రోడ్ల మీదకు వచ్చి ఆందోళన కార్య క్రమాలు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం మాత్రం చాలా మౌనంగా పట్టిపట్టనట్టు ఉండడం విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేయడమేనన్నారు. కాబట్టి నీట్ పరీక్షను రద్దుచేసి మళ్లీ తిరిగి నిర్వహించాలని అదేవిధంగా నీట్ పరీక్ష రాసిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని అక్రమాలకు కేరాఫ్ అడ్రస్గా ఉన్న ఎన్ టి ఏ సంస్థను రద్దు చేయాలని అదేవిధంగా నీట్ పేపర్ లీకేజ్ కు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.నీట్ పరీక్ష నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వాలకి అప్పగించాలని దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు ప్రధానంగా ప్రతిపక్ష పార్టీలు పార్లమెంట్లో చర్చ జరగాలని అడుగుతుంటే ప్రతిపక్షాల గొంతును హరిస్తున్నారని కాబట్టి ఇప్పటికైనా ప్రధాని నరేంద్ర మోడీ గారు నీట్ పేపర్ లీకేజ్ కారకులైన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . కేంద్ర విశ్వవిద్యాలయాలలో విద్యార్థి సంఘాల నాయకులు వారి హక్కుల కోసం ఆందోళన చేస్తుంటే అక్రమంగా అరెస్ట్ చేసి పెట్టిన కేసులు ఎత్తివేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేదంటే రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతాము అని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యూ.ఐ నాయకులు అఖిల్,ఇర్ఫాన్, అరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రఖ్యాత ఇనిస్టిట్యూట్ జాబితాలో మిట్స్

విశాలాంధ్ర-మదనపల్లి :మదనపల్లె సమీపం లో గల మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ కు ప్రపంచ స్థాయిలో ప్రఖ్యాత కళాశాలల జాబితాలో స్థానం సంపాదించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఎస్ సి ఐ మాగో ఇన్స్టిట్యూషన్స్ ర్యాంకింగ్‌లు . ఎస్ఐఆర్‌లలో ఈ ఘనత సాధించినట్లు ఆయన అన్నారు. ప్రపంచ స్థాయిలో నాణ్యమైన జర్నల్‌లు పేటెంట్ల ఆధారంగా 2024 సంవత్సరానికి విద్య పరిశోధనా సంస్థలకు ర్యాంకింగ్‌లను ప్రకటించింది. రీసెర్చ్ ల్యాబ్‌లు, ఐఐటిలు మరియు ఎన్ఐటిలతో సహా ప్రఖ్యాత ఇన్స్టిట్యూట్‌ల జాబితాలో మిట్స్ కు స్థానం లభించిందని ఆయన అన్నారు. ప్రపంచ స్థాయిలో కంప్యూటర్ సైన్స్ విభాగము లో 3573 స్థానం ను, ఎనేర్జి విభాగము 1165 స్థానం, ఇంజనీరింగ్ విభాగము లో 3688 స్థానం, గణిత విభాగము లో 1880 స్థానము మరియు ఫిజిక్స్ అండ్ ఆస్ట్రానమీ లో 2160 స్థానం లభించిందని ఆయన అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ నుంచి కేవలం 6 కళాశాలలు ఉండగా అందులో మిట్స్ కళాశాల ఒకటని ఆయన అన్నారు. ప్రపంచ స్థాయిలో ప్రఖ్యాత గాంచిన మిట్స్ కలశాల ఘనతకు ప్రోత్సహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ కు, ఆర్ అండ్ డి అడ్వైసర్ డాక్టర్ తులసిరామ్ నాయుడు కు అసోసియేట్ డీన్ ఆర్ అండ్ డి డాక్టర్ శివయ్య కు అధ్యాపకులకు మరియు విద్యార్థులకు కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల అభినందనలు తెలియజేసారు.

వెల్డింగ్ కార్మికుడికి ఆర్థిక సాయం: సహారా వెల్డర్స్ సభ్యులు

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు పట్టణంలోని చిత్తూ రు రోడ్డు మార్గం లోని బండ కింద పల్లెకు చెందిన లాల్ బాష వెల్డింగ్ షాపు లో పని చేసే నాగూర్ భాష అనారోగ్యంతో ఉండడంతో పీలేరు పట్టణంలోని సహారా వెల్డర్స్ అసోసియేషన్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు బోదేషా, ఖాదర్ వల్లి(సోని)సంఘం సభ్యుల తరపున 52 వేలు ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నారు.పట్టణంలోని ఎస్ కె డి నగర్ కు చెందిన నాగూర్ బాష కొద్దిరోజులు మెదడుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ తిరుపతి స్విమ్స్ లో చికిత్స పొందుతున్నట్లు సమాచారం తెలుసుకొని స్పందించిన సహారా వెల్డర్స్ అసోసియేషన్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు బోదేషా, ఖాదర్ వల్లి(సోని) సంఘం సభ్యుల దగ్గర రూ.52వేలు వసూలు చేసి లాల్ బాషకు అందజేసి, కార్మికుడికి ఆదుకోవడం జరిగిందని అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ కమిటీ సభ్యులు బాబా అలీ, ఇర్ఫాన్, తన్వీర్ తదితరులు పాల్గొన్నారు.

నిఖా వేడుకల్లో టిడిపి నేత ప్రసాద్ బాబు

విశాలాంధ్ర-రాయచోటి:రాయచోటి పట్టణంలోని పయాజ్ ఫంక్షన్ హాల్ నందు గురువారం పట్టణంలోని అలీమాబాద్ వీధికి చెందిన షేక్ మహబూబ్ భాష కుమార్తె నూర్ ఏ చెష్మీ, షేక్ బాబ్జీ ల నిఖా వేడుకలలో, అలాగే గవర్నర్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన పట్టణంలోని రాయుడు కాలనీకి చెందిన షేక్ మహమ్మద్ గౌస్ కుమారుడు తాజుద్దీన్ అహమ్మద్, నూర్ ఏ అయిన్‌ల నిఖా వేడుకల్లో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. అలాగే వారు ఏర్పాటు చేసిన విందు కార్యక్రమాలలో తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తలు,నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ క్రమంలో నిఖా వేడుకలకు వచ్చిన పలువురు నాయకులు, కార్యకర్తలను ఆయన ఆప్యాయంగా పలకరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం సోదరులు ఆయన వెంట వున్నారు.

స్వరాజ్య సంగ్రామ చరిత్రలో అల్లూరి మహోజ్వల శక్తి :జేసీ ఫర్మన్ అహ్మద్‌ఖాన్

విశాలాంధ్ర-రాయచోటి:స్వరాజ్య సంగ్రామ చరిత్రలో అల్లూరి ఒక మహోజ్వల శక్తి. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు దేశభక్తి, ధైర్యాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. గురువారం రాయచోటి కలెక్టరేట్లో వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ అల్లూరి సీతా రామ రాజు చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మన్యం వీరుడు అల్లూరి స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేసిన మహనీయుడన్నారు. ఇతడు జరిపిన సాయిధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులకు అండగా నిలిచి.. బ్రిటీష్ సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్నాడని, ఆయన చూపిన ధైర్యం తెగువ భావితరాలకు ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో సత్యనారాయణ రావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి సందప్ప, కలెక్టరేట్ ఏఓ గోవింద్ సింగ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో అల్లూరి జయంతి

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనరు రమణారెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజా సమస్యలపై దృష్టి సారించండి -పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్

విశాలాంధ్ర-పీలేరు : కలికిరి పట్టణంలోని స్థానిక ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని తెలుగు దేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మండల శాఖ అధికారులను కోరారు.ఆయన పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులుగా గెలుపొందడంతో తొలిసారి కలికిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయం రావడంతో ఆయనకు మండల శాఖ అధికారులు ఘన స్వాగతం పలికారు.నేడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన చిత్ర పఠానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యం కోసం,మన్యం ప్రజల హక్కుల కోసం పోరాడి అతి చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవజ్యోతి అల్లూరి సీతారామరాజు అంటూ కొనియాడారు.. అనంతరం మండల శాఖ అధికారులతో స్థానిక సమస్యలపై అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, గడచిన ఐదేళ్ల పట్టణంలో ఎక్కడి పనులు అక్కడే ఆగాయని, అభివృద్ధి పడక వేసిందని అన్నారు.కలికిరి పట్టణానికి నల్లారి కుటుంబ వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసి,కేంద్ర, రాష్ట్ర, ప్రైవేటు సంస్థలు ఏర్పాటు చేసి పట్టణంలోని భూములకు విలువలు వచ్చేటట్టు చేశామని అన్నారు. వైసీపీ నాయకులు గ్యాంబ్లింగ్, బెట్టింగ్ లాంటి అసాంఘీక కార్య కలాపాలకు అడ్డాగా మార్చారని,పచ్చగ ఉండే పట్టణానికి మచ్చు తెచ్చారని మండిపడ్డారు.అంతే కాకుండా అధికారులపై ఒత్తిడి తెచ్చి మీ చేత కూడా తప్పులు చేయించారని, అవన్నీ నా దృష్టికి వచ్చాయని అన్నారు. అధికారం ఎవ్వరికి శాశ్వతంకాదని ప్రజలు అధికారాన్ని ఇచ్చేది సేవ చేయడానికి మాత్రమేనని తమ స్వప్రయోజనాల కోసం కాదని అన్నారు. సమస్యలపై దృష్టి సారించి తమ వరకు ఫిర్యాదులు రాకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధికారులు,టీడీపీ బిజెపి,జనసేన నాయకులు,నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

పీలేరు జడ్.పి ఉన్నత పాఠశాల(ఉర్దూ) లో నైతిక విలువలతో కూడిన ఉత్తమ విద్య బోధన.

విశాలాంధ్ర- పీలేరు:ప్రధానోపాధ్యాయుడు ఎస్.సత్యనారాయణ ఆధ్వర్యంలో పీలేరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ఉర్దూ) గత ఐదేళ్లుగా పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తోంది. పీలేరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో అగ్రగామిగా నిలుస్తోంది.ముస్లిం మైనారిటీ పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తోంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ... పాఠశాల ప్రతి తరగతికి ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డ్ ద్వారా ఒత్తిడి-రహిత విలువల-ఆధారిత విద్య, ఆధునిక పాఠ్యాంశాలను అందిస్తుంది. ప్రతి విద్యార్థి రూ. 15,000.నగదు ప్రోత్సాహకాన్ని అందుకుంటారు. బైజు ట్యాబ్‌ల ద్వారా బోధన మరియు పునర్విమర్శలు సులభతరం చేయబడతాయి.పాఠశాల అనుభవజ్ఞులైన, అంకితభావంతో, నిష్ణాతులైన ఉపాధ్యాయుల బృందాన్ని కలిగి ఉంది. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, బ్యాగులు, యూనిఫారాలు, నోట్ బుక్‌లు, బెల్ట్‌లు, బూట్లు, సాక్స్‌లు అందించబడతాయి.ఐదు రోజుల పాటు పంపిణీ చేయబడే రాగిజావ, చిక్కిలు మరియు గుడ్లతో సహా పౌష్టికాహారాన్ని అందించడాన్ని పాఠశాల నిర్ధారిస్తుంది.ప్రతి విద్యార్థికి రెమిడియల్ టీచింగ్ సెషన్‌ల ద్వారా ప్రత్యేక దృష్టి పెట్టబడుతుంది.10వ తరగతి విద్యార్థులకు ఉదయం,సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించబడతాయి.ఇన్‌స్పైర్, ఎన్.ఎం.ఎం.ఎస్ఈ.ఈ.ఎం.టి ల కోసం ఉచిత శిక్షణ అందించబడుతుంది.ఖురాన్ మరియు హదీసులు ప్రతిరోజూ పఠిస్తారు మరియు ప్రతి శుక్రవారం దీనీ బయాన్ కోసం ఒక పీరియడ్ నిర్వహించబడుతుంది. పాఠశాలలో కళా రత్న అవార్డు గెలుచుకున్న డ్రాయింగ్ టీచర్ ఉన్నారు మరియు అమ్మాయిలకు క్రాఫ్ట్ టీచర్ ద్వారా కుట్టు, అల్లిక మరియు అలంకార వస్తువులను తయారు చేయడం నేర్పిస్తారు.ట్రస్ట్ ప్రతిభావంతులైన విద్యార్థులకు బట్టలు, ఆర్థిక సహాయం మరియు స్కాలర్‌షిప్‌లనుఅందిస్తుంది.హైదరాబాద్ జకాత్ ట్రస్ట్ మరియు ఫీడ్ సంస్థ వారిచే ప్రతి విద్యార్థికి రూ.2,000 విలువైన "రంజాన్ తోఫా"అందించబడును.పాఠశాల త్వరలో మరింత విశాలమైన క్యాంపస్‌కు ఆహ్లాదకరమైన వాతావరణంతో మార్చబడుతుంది, ఇది అభ్యాస వాతావరణాన్ని మరింత మెరుగుపరుస్తుంది.మేధో వృద్ధిని ప్రోత్సహించేందుకు నెలవారీ క్విజ్‌లు, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తారు.శాస్త్రీయ విచారణను ప్రోత్సహించడానికి వార్షిక సైన్స్ ఫెయిర్ పోటీ నిర్వహించబడుతుంది.శారీరక మరియు మానసిక అభివృద్ధిని ప్రోత్సహించడానికి రెగ్యులర్ ఫిజికల్ ఎడ్యుకేషన్ సెషన్‌లు నిర్వహించబడతాయి.పాఠశాల సామాజిక సామరస్యాన్ని మరియు అవగాహనను పెంపొందించడానికి మహిళా దినోత్సవం, బాలల దినోత్సవం, ఉపాధ్యాయుల దినోత్సవం, గణిత దినోత్సవం, రాజ్యాంగ దినోత్సవం, ఓటర్ల దినోత్సవం మరియు నాథ్ క్వానీ వంటి వివిధ ముఖ్యమైన రోజులను జరుపుకుంటుంది. కాబట్టి మైనార్టీ విద్యార్థులు తమ పాఠశాలలో చేరి తమ ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు ఎస్.సత్యనారాయణ కోరారు.

స్వచ్ఛందంగా మూసివేసిన ప్రభుత్వప్రైవేట్ పాఠశాలలు

విశాలాంధ్ర- రాయచోటి: నీట్ పరీక్షను రద్దు చేయాలని కోరుతూ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా చేపట్టిన విద్యా సంస్థల బంద్ అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి, నియోజకవర్గంలో విజయవంతం అయింది. స్వచ్ఛందంగా ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలను మూసివేసి బంద్ కు సహకరించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ రాయచోటి నాయకులు నరేష్, ఆర్ ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్ మాటాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నీట్ పరీక్షను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షల్లో ఒక్కొక్క విద్యార్థి నుండి రూ 30 లక్షలు వసూలు చేసి పేపర్ లీకేజ్ చేశామని బహిరంగంగా చెప్తున్నా కేంద్ర ప్రభుత్వం వారిపైన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలు నీట్ పరీక్షను రద్దు చేయాలని అసెంబ్లీలో తీర్మాణ ప్రవేశపెట్టారు కానీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నీట్ పరీక్ష పైన ఏమాత్రం కూడా మాట్లాడడం లేదని విమర్శించారు. తక్షణమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నీట్ పరీక్ష రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం పైన పోరాటం చేయాలని తెలిపారు. నీట్ పరీక్షను నిర్వహించిన ఎన్ టి ఏ సంస్థను తక్షణమే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేందర్ ప్రధాన్ రాజీనామా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైద్య విద్యతో వ్యాపారం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకొని పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేటువంటి పద్ధతులలో పేపర్ లీకేజీలు చేస్తున్నా ఆ పరీక్షను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం సమంజసం కాదన్నారు. లేని పక్షంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నీట్ అవకతవకల కు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని తెలిపారు.నీట్ పరీక్షలో జరిగిన అవకతవకుల కారణంగా దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు భవిష్యత్ ప్రశనాత్మకంగా తయారైందన్నారు. నీట్ లో అవ కతవకలు జరిగాయని స్పష్టంగా అర్థమవుతున్న పార్లమెంటు దేశ ప్రధాని నరేంద్ర మోడీ విద్యాశాఖ మంత్రి దీనిపై చర్చించకపోవడం సిగ్గు చేటు అన్నారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు తమ భవిష్యత్తు అన్యాయం జరిగిందని తల్లిదండ్రులు వాపోతున్నారని, అయినా జరిగిన ఈ పేపర్ లీక్ లో బాధ్యుల పైన పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోకపోవడం దారుణం అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాయచోటి ఏరియా నాయకులు ప్రశాంత్ కార్తీక్ వాసుదేవ నాయక్ సతీష్ నాయక్ ప్రవీణ్ రమణ రాంబాబు రెడ్డి కుమార్, ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు వంశీ రెడ్డి. వెంకటేశ్వర్లు. హరి. వెంకటరమణ. శివమణి తదితరులు పాల్గొన్నారు.

చిత్రావతి ప్రాజెక్టును పరిశీలించిన జేసీ



విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం పార్నపల్లి సమీపంలోని పెంచికల బసిరెడ్డి చిత్రావతి జలాశయాన్ని గురువారం జేసీ గణేష్‌కుమార్ పరిశీలించారు. చిత్రావతిలో నీటి నిల్వలు తదితర అంశాలను ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పులివెందుల ఆర్డీవో వెంకటేసులు, తహశీల్దార్ రాము తదితరులు ఉన్నారు.

అల్లూరి పోరాటం భావితరాలకు స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర-పులివెందుల: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాటం భావితరాలకు స్ఫూర్తిదాయకమని ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ ఇంచార్జ్ అరుణ పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని ఫుడ్ టెక్నాలజీ కళాశాలలో గురువారం నూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి చిత్రపటానికి మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అరుణ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు గారి పోరాటపటిమ మన అందరికి స్ఫూర్తి అని అన్నారు, విద్యార్థులు కూడా తమ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగి లక్ష్యాలను చేరుకోవాలని విధ్యార్ధులనుద్దేశిస్తు ప్రసంగించారు. అధ్యాపకులు డాక్టర్. జయమ్మ, డాక్టర్. రాజేష్, డాక్టర్. కీర్తి రెడ్డి, డాక్టర్. సాయి శ్రీనివాస్, డాక్టర్.జాకీర్ బాషా, డాక్టర్. రాజశేఖర్, కె. సుబ్బారెడ్డి, ఎన్.వి. సుబ్బారెడ్డి, కళాశాల సిబ్బంది కవిత, సుధారాణి, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

పుట్టినరోజును సేవా మార్గంలో జరుపుకోవాలి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వేర్

సేవ సమితి ఆధ్వర్యంలో శ్రీనివాసులు రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వారి పిల్లలు చరణ్ సాయి, గంగాధర్ స్థానిక కడప రిమ్స్ హాస్పిటల్ నందు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా వారి పిల్లలైనటువంటి చరణ్ సాయి మరియు గంగాధర్ మాట్లాడుతూ మా జీవితాల్లో ఎలాంటి ఆయుధాలు లేక పోయినా మా నాన్న ప్రేమ అభిమా నం ఆప్యాయతలే మాకు నిజమైన ఆయుధా లుగా నిలిచాయి అలాంటి మా నాన్న పుట్టినరోజు ఇంత ఘనంగా రిమ్స్ వద్ద 200 మంది పేదవారికి అన్నదానం చేసినందుకు ఎంతో ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ కనీసం సంవత్సరంలో తమ పుట్టినరోజు నాడైనా అనాధలకు నిరాశయులకి అభా గ్యులకి పేదవారికి ఇలాంటి సేవా కార్య క్రమాలతో ఆదుకోవాలని సంస్థ ప్రతి నిధులు మరియు ఎన్.ఎస్.ఎస్. వాలం టీర్స్ అయినా అశోక్, విజయ్ అన్నారు. ఈ కార్యక్రమంలో శివకుమా ర్, బాబుజి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి

విశాలాంధ్ర-అట్లూరు : అట్లూరు గ్రంథా లయం నందు గురువారం విప్లవ వీరు డు అల్లూరి సీతారామరాజు గారి జయం తి వేడుకలు నిర్వహించినట్లు గ్రంథాల య అధికారి సుధాకర్ తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు మరియు గ్రంథాలయ పాఠకులు ఈటె.మస్తాన్ యాదవ్, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా ఎన్నికైన సి.రామచంద్రయ్యకు ఘన సత్కారం

విశాలాంధ్ర- సిద్ధవటం : కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో ఎమ్మెల్సీగా ఎన్నికైన సి రామచంద్రయ్యను కడపలో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించిన రిటైర్డ్ ప్రిన్సిపల్ బండారు రాజగోపాలయ్య, రిటైర్డ్ ఏటిఓ ఓబయ్య, వైద్యాధికారి బ్రిబ్రేష్ కృష్ణ సిద్ధవటం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి సలహా కమిటీ మెంబర్ మల్లు వెంకటసుబ్బారెడ్డి ఆయనకు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రిన్సిపల్ రాజగోపాలయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా రామచంద్రయ్యను ఎన్నుకోవడం శుభ పరిమాణమని గతంలో ఎమ్మెల్యేగా మరియు రాష్ట్ర మంత్రిగా ఎన్నో పదవులు అలంకరించిన ఆయనకు ఇలాంటి అరుదైన

పదవులు కట్టబెట్టడం కూటమి కార్యకర్తల్లో నూతన ఉత్సాహం ఏర్పడిందని కష్టపడ్డ పార్టీ కార్యకర్తలకు ఆదుకోవాలని తెలియజేశామని ఆయన అన్నారు.

కుక్కలకు ఉచితంగా యాంటీ రేబీస్ టీకాలు

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జులై 6న ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా కుక్కలకు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు వేయించు కోవాలని జమ్మలమడుగు పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పశువైద్యశాలలో, ప్రాంతీయ పశు వైద్యశాలలో, వెటర్నరీ పోలి క్లినిక్స్, వెటర్నరీ సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్స్ వద్ద ఉచితంగా టీకాలు వేయడానికి ఏర్పాట్లు చేసామన్నారు. అలాగే జమ్మలమడుగు ప్రాంతీయ పశు వైద్యశాలలో కూడా జూలై 6 వ తేదీన ఉచిత రేబీస్ టీకాలు అందిస్తామన్నారు.జూనోటిక్ వ్యాధుల గురించి, జూనోటిక్ రోగాల బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేయడమే జూనోసిస్ డే ప్రధాన ఉద్దేశం అని తెలిపారు.మరిన్ని వివరాలకు టోల్ ఫ్రీ నెంబర్ 1962 సంప్రదించాల్సిన అని తెలిపారు.